# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# మంచి సమరయుడు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

ద త్తత చేస ుకు న్న వారు: Ruth Klassen; Sarah S.
Alastair Paterson

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2020 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


"సద్భోదకుడా, నిత్య జీవమును
స్వతంత్రించుకొనుటకు
నేనేమి చేయాలి?" అని ఒక
ధర్మశాస్త్రోపదేశకుడు
యేసును
మాటలలో
పట్టుకొనుటకు అడిగాడు.


అందుకు యేసు అతనితో "దేవుని
ధర్మశాస్త్రములో ఏం
వ్రాయబడింది? అని
ప్రశ్నించాడు" "నీ
దేవుడైన
ప్రభువును నీ పూర్ణ
హృదయముతో ...


... ప్రేమింపవలెననియు మరియు
నిన్నువలే నీ పొరుగువానిని
ప్రేమింపవలెను" అని
వ్రాయబడియున్నదని
అతడు
యేసుతో చెప్పాడు.

తాను నీతిమంతుడైనట్టు
కనబరచుకొనగోరి, "నా
పొరుగువాడెవడని"
యేసును
అడిగాడు.



అతనికి సమాధానమిచ్చుటకు యెరూషలేము నుండి యెరికోకు ప్రయాణము చేయుచున్న మనుష్యుని గూర్చిన కథను చెప్పాడు.

అతడు ప్రయాణము చేయుచు దొంగల చేతికి చిక్కాడు.




వారు అతని సమస్తాన్ని బట్టలను సహా
దోచుకొన్నారు. వారు అతనిని తీవ్రంగా
గాయపరచి కొనప్రాణముతో
విడిచిపెట్టిపోయారు.


అప్పుడు ఆమార్గములో ఒక
యాజకుడు వచ్చాడు. అతను
గాయపడి కొన
ఊపిరితో
ఉన్న వ్యక్తికి సహాయం చేస్తాడేమో.



కాని అతడు సహాయము చేయలేదు.

రక్తములో కొట్టుమిట్టాడుతున్న మనుష్యుని చూచి

అతడు ప్రక్కగా పోయాడు.



అలాగుననే లేవీయుడొకడు ఆ ప్రక్కగా వచ్చాడు. ఈ లేవీయుని పని యాజకునికి దేవాలయములో సహాయము చేయడం. గాయపడిన మనుష్యుని

చూచి సహాయము చెయ్యకుండానే తనదారిన వెళ్ళిపోయాడు.


చివరగా ఒక సమరయుడు ఆ మార్గమున
వచ్చాడు. ఈ సమరయులను
యూదులు
ద్వేషించేవారు. వారు
యేసు



... ఆయన వారికి చెబుతున్న కథలో
ప్రధానమైన వ్యక్తి సమరయుడే అని
తెలుసుకోలేకపోయారు.
ఈ సమరయుడు అతను
పడియున్నచోటుకి వచ్చి అతనికి సహాయము

అతని దగ్గరకు
పోయి మందురాసి
గాయములను కట్టి
తన గాడిదపై
తీసుకువెళ్ళాడు.



ఒక పూటకూళ్లవాని యింటికి
తీసికొనిపోయి అతనిని
పరామర్శించాడు.




ఉదయమైనప్పుడు అతడు ఆ
పూటకూళ్లవానికి డబ్బులను
యిచ్చి అతడు
బాగుపడువరకు
జాగ్రత్తగా
చూచుకొనమని
చెప్పాడు.



ఈ కథను చెప్పడం ముగించాక యేసువారిని "దొంగల చేతిలో చిక్కినవానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగువాడు" అని అడిగాడు.



ఆ ధర్మశాస్త్రోపదేశకుడు
యేసుతో– "అతనిమీద
జాలి పడినవాడే అని
జవాబిచ్చాడు."


నీవు కూడా వెళ్లి
ఆలాగు చేయమని
యేసు చెప్పాడు.
అవసరములో ఉన్న
వారందరు మన
పొరుగువారే.


వారి అవసరతలలో సహాయము
చేయుట ద్వారా మనము
వారికి మన ప్రేమను
చూపగలము.
అది దేవునికి
యిష్టమైనది.

# మంచి సమరయుడు

ఈ కథను మనము బైబిలులో

లూకా 10వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలోకమును, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్ను చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16